తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి
మంగళవారం 2 ఆగస్టు 2022 8 పేజీలు







## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి



ప్రజావాణిలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అడీషనల్ కలెక్టర్ దీపక్‌తివారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 50 ఫిర్యాదులు అందినట్లు వాటికి సంబంధించి సంబంధిత శాఖలకు పరిష్కార నిమిత్తం అందజేయడం జరిగిందన్నారు.

# తమ మధ్య విభేదాలు సృష్టిస్తే సహించం: ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి పని చేస్తాం క్యాంప్‌కు వెళ్ళిన కౌన్సిలర్లు



**నల్లగొండ టౌన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

తనకు, పట్టణ కౌన్సిలర్లకు మధ్య విభేదాలు సృష్టించే విధంగా ఎవరైనా ప్రయత్నిస్తే సహించేది లేదని పచ్చని టిఆర్ఎస్ కుటుంబంలో విభేదాలకు తావు లేదని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెడ్పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రత్యేక దృష్టితోనే నల్లగొండ పట్టణం సుందర నగరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

త్వరలోనే ప్రతి వార్డుకు రూ. 50లక్షలు మంజూరి చేసి వార్డుల అభివృద్ధికి శ్రీకారం చుడతానని అన్నారు. వార్డుల పర్యటన చేసి సమస్యలను గుర్తించి దానికి అనుగునంగా నిధుల కేటాయింపు చేస్తానని అన్నారు. వినాయక చవితి అనంతరం పట్టణంలో వార్డుల అభివృద్ధి శరవేగంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో అభివృద్ధి జరగలేదని సిఎం కేసిఆర్ నేతృత్వంలో నల్లగొండ పట్టణం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి పట్టణాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని జులై 30న నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరై సాగర్ క్యాంప్‌కు వెళ్ళిన కౌన్సిలర్లు స్పష్టం... మిగతా 3లో



## తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన డిఇఓ

**పెన్‌పహాడ్, ఆగస్ట్ 01, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎమ్ఆర్సీ భవనంలో సోమ వారం నిర్వహిస్తున్న తొలిమెట్టు శిక్షణ 2వ రోజు కార్యక్రమాన్ని డిఇఓ అశోక్ ఆకాశ్మీక పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దాడానికి ఉపాధ్యాయులు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. వెనుకబడిన విద్యార్థులకు కనీస సామర్థ్యాలు సాధించడానికి ఈ శిక్షణ ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రభుత్వం ఆంగ్ల మధ్యమ బోదను ప్రవేశ పెట్టినందున ప్రతి విద్యార్థికి ఆంగ్లం లోనే బోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ రవి, అర్పిలు ఎన్ శ్రీని వాసులు, పి నాగయ్య, జాకబ్ రాజ్ కుమార్, విజయ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు జాబితాలో మార్పుల కొరకు నూతన దరఖాస్తు

### కలెక్టర్ రాహుల్‌శర్మ



**నల్లగొండ, ఆగస్టు 01 ప్రభాతవార్త:**

ఓటరు నమోదు, జాబితాలో మార్పుల కొరకు నూతన దరఖాస్తు ఫారములు రాజకీయ పార్టీలు సహకరించి అవగాహన కలిగించాలి. ఆగస్టు 1,2022 ఓటరు నమోదు, జాబితాలో మార్పుల కొరకు భారత ఎన్నికల సంఘం నూతన ఫారములను ప్రవేశపెట్టిందని, ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకంగా వ్యవ హరించాలని జిల్లా కలెక్టర్ కార్యా లయంలో తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిబంధనల్లో స్వల్ప మార్పులు, గరుడయాప్, ఆన్‌లైన్ వెబ్‌సైట్ వినియోగం, ఓటర్ జాబితాలో నమోదు, మార్పులపై నూతన ఫారాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆగస్టు 1 2022 నుండి అమలులోకి వస్తాయని ఫారం-6 నూతన ఓటర్ల నమోదు కోసం మాత్రమే వినియోగించడం జరుగుతుందని ఫారం -7 ద్వారా ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు ఇకపై మరణ ధృవీకరణ పత్రాన్ని జతచేయవలసి ఉంటుందని ఫారం -8 ద్వారా ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలోని నివాసం మార్పు, నమోదు చేసిన వివరాల సవరణ, కొత్త ఓటరు ఫోటో గుర్తింపు కార్డు జారీ కొరకు వైకల్యం ఉన్న వ్యక్తిగా / ఓటరుగా గుర్తించడానికి అభ్యర్థన వంటి అంశాల కొరకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జగదీష్‌రెడ్డి, ఎన్నికల డిటి విజయ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బి. పిచ్చయ్య, డి. శ్రీరాములు, మహ్మద్ రజీ యుద్దీన్, ఎల్‌శ్రావణ్ యాదవ్, జె. సైదిరెడ్డి, ఎల్‌వి. యాదవ్, ఎం.ఏ.రఫీ, ఆకునూరి సత్యనారాయణ, డా.ఎస్.కె.ఆర్.అన్సారీ, కోడిరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## విఆర్‌ఓలకు శాఖల కేటాయింపు

**భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా 17 మండలాల్లో పనిచేస్తున్న 161 మంది గ్రామ రెవెన్యు అధికారులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం లాటరీ పద్దతుల్లో శాఖలు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో కేటాయింపుల ప్రక్రియ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది విఆర్ఓ సంఘం సభ్యులు, టిఎన్‌జిఓస్ అసియేషన్ సభ్యుల సమక్ష్యంలో నిర్వహి ంచిన ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా వీడియో రికార్డ్ంగ్‌లో సహా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం విఆర్‌ఓలను 32 శాఖలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్డర్ పొందిన వెంటనే కేటాయించిన శాఖలకు రిపోర్టు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, చౌటుప్పల్ ఆర్డిఓ సూరజ్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరాచారి, టిఎన్‌జిఓ అధికారుల సంఘం సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహా ధర్నాను జయప్రదం చేయండి

భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :



హమాలి కార్మికుల సంక్షేమ బోర్డుకై హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈ నెల 3న జరిగే హమాలి మహాధర్నాలో హమాలి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు పేర్కొన్నారు. సోమవారం సిఐటియు ఆద్వర్యంలో మండల పరిధిలో ఉన్న రైస్ మిల్స్ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల, ఎఫ్‌సిఐ బియ్యం కొనుగోలు లేకపోవడం వల్ల హమాలి కార్మికులు ఉపాధి కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో జాని, బాల్‌నర్సింహ పాల్గొన్నారు.

## పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో మహా అన్నదానం

భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :



శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా స్థానిక పచ్చలకట్ట చండి భువనేశ్వరీ సోమేశ్వర ఆలయంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ఆద్వర్యంలో మహాన్యాస రుద్రాభిషేకం, అభిషేకాలు భువనేశ్వరి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్లు పంగరెక్కల స్వామి, గెండెగల్ల అంజమ్మ, పాల్గొన్నారు.

## ప్లాట్లను అక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :



మండలంలో వడపర్తి గ్రామంలో డివిఆర్ వెంచర్‌లో కొనుగోలు చేసిన ప్లాట్లను ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సోమవారం బాధితులు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్‌తివారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో డివిఆర్ వెంచర్‌లను 10 మంది కలిసి ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ప్లాట్ నెంబర్ వేసి అద్దురాళ్లను చూపించి వెంచర్ వారు ఇవ్వగా ఆ స్థలాన్ని ఈదులకంటి దయాకర్‌రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని అన్నారు. వాటిని ఆక్రమించుకుని చుట్టూ కాంపౌండ్ వాల్, గేటు పెట్టారని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లాట్స్ యజమానులు ఆర్.వినత, పి.సుగుణ, కే.శైలజ, ఎన్.బాగ్యలక్ష్మి, జి.లక్ష్మి, జి.రాఖేస్, ఆర్.వెంకటేష్, బి.నర్సింగ్‌రావు, టి.అంజయ్యలు పాల్గొన్నారు.

## విఆర్‌ఏల వంటావార్పు

మోటకొండూర్, ఆగస్టు 01 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో విఆర్‌ఏల నిరసన దీక్షల్లో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి బొలగాని సత్యనారాయణ పాల్గొని విఆర్‌ఏలు ఎనిమిది రోజుల నుండి చేస్తున్న సమ్మెకు మద్దతు పలికారు. కార్యక్రమానికి మద్దతుగా సిఐటియు జిల్లా అద్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బిఎస్‌పి నాయకులు గందమల్ల లింగస్వామి, సిఐటియు నాయకులు అంజనేయులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు గాదగాని మాణిక్యం, విఆర్‌ఏలు కుమార్, మొగులయ్య, పాల్గొన్నారు.

## విద్యుత్ అసిస్టెంట్ లైన్‌మెన్ మృతి

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 01 ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన కోల హరిబాబు(35) తీవ్ర అస్వస్థతకు గురై సోమవారం మృతిచెందారు. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరిణించాడు. ఆయన మృతి పట్ల మండల ట్రాన్స్‌కో సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని వంటావార్పు

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 01 ప్రభాతవార్త :



విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పురపాలక కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పాక మల్లేశ్ యాదవ్, పట్టణ శాఖ అద్యక్షులు గునిగంటి రమేష్ ఆద్వర్యంలో విఆర్‌ఏల రిలే నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి మంచాల మదు, రైతు సంఘం నాయకులు కోట రాంచంద్రారెడ్డి, విఆర్‌ఏల సంఘం అధ్యక్షులు ఊశయ్య పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

మోత్కూర్, ఆగస్టు 01 ప్రభాతవార్త :



మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీ భవాణి రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీలక్ష్మి మోటార్స్ నిర్వహకులు మెట్టు మంగేష్‌గౌడ్ కుమారుడు సిద్దార్థ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పేద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ సోమవారం సందర్భంగా బారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ గుండెగోని రాంచంద్రుగౌడ్, పట్టూరి అంజయ్య, కోల శ్రీను, గుండు రవి, కోమటి జనార్ధన్, సజ్జనం పాండు, మెట్టు గణేష్‌గౌడ్, కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బాధితులకు అర్థిక సహాయం

మిర్యాలగూడ రూరల్, అగస్టు 1 ప్రభాతవార్త



అపదకాలంలో అపన్నహస్తం అందిస్తూ బాధితులకు మీకు మేము ఉన్నామంటూ భరోసా కలిపించిన ప్రభుత్వ ఉద్యోగులు స్వయంగా వారిని కలిసి ఓదార్చడం అభినందనీయం. వివరాల్లోకి వెళ్లితే..ఇటీవల కురిసిన భారీ వర్షాలతో భద్రాచలం గోదావరి వరద ఉదృతితో జలమయం కావడంతో పాటు గూడు చెదరికి గుండెలవిసేలా చెట్టుకొకరు..పుట్టకొకరుగా చల్లాచెదురై ప్రభుత్వం ఏరాపుటు చేసిన పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ది అధికారిణి గార్లపాటి జ్యోతిలక్ష్మి అధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో సుమారు 70వేల అర్థిక సహాయంతో పాటు దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేశారు. అమె వెంట దుమ్మగూడెం ఎంపిడిఓ చంద్రమౌళి, ఈసి కళావతి, పంచాయతీ కార్యదర్శులు చౌగాని రామయ్య, పాక రాజశేఖర్‌యాదవ్,వల్లాల శివ, రాజేశ్వరిలున్నారు.

## సమ్మెను ఉధృతం చేస్తాం: వీఅర్‌ఎల జెఎసి

త్రిపురారం, అగస్టు ప్రభాతవార్త



గ్రామస్థాయిలో ముఖ్యమైన రెవిన్యూ విధులు నిరవ్రహిస్తున్న వీఅర్‌ఎల సమస్యల పట్ల అసెంబ్లీసాక్షిగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఅర్ వాటి అమలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ప్రభుత్వానికి వీఅర్‌ఎల సెగతగిలేలా నిరవదిక సమ్మెను ఉదృతం చేస్తామని వీఅర్‌ఎల జెఎసి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎలమంద, రమావత్ స్వామినాయక్‌లు అన్నారు. కార్యక్రమంలో పులి నాగయ్య, సలీమ్, కళ్యాణి, నరేందర్, మొండికత్తి గురవ్వయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తిరునక్షత్ర పూజలు

మిర్యాలగూడ క్రైం, అగస్టు 1 ప్రభాతవార్త

రుకిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం తిరునక్షత్ర పూజలు శాస్రోక్తంగా నిరవ్రహించారు. ఈ సందర్భంగా స్వామివార్లకు పంచామృతాభిషేకం నిర వ్రహించారు. పూజించడం ద్వారా భగవంతుణ్ణి దకించుకున్న గొపవ్రతనం అండాళ్ అమ్మవారిదని శరణాగతితో దేవుని అనుగ్రహం పొందవచ్చని అరచ్కులు నాగగరుడ పంచమి సందర్భంగా మంగళవారం అలయంలో పుత్రామేష్టియాగం నిరవ్రహిస్తున్నామని సతంతానం కోరుకునే దంపతులు యాగంలో పాల్గొనాలని అలయ కమిటి అధ్యక్షుడు బందారు కుశలయ్య అన్నారు.

## అంజయ్య సేవలు చిరస్మరణీయం: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ క్రైం, అగస్టు 1 ప్రభాతవార్త

కార్మిక సంక్షేమానికి కామ్రేడ్ నకిరేకంటి అంజయ్య విశేష కృషి చేశారని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ సిపిఎం పార్టీ కార్యాలయంలో నిరవ్రహించిన అంజయ్య 7వ వర్ధంతి సభలో అయన పాల్గొని మాట్లాడుతూ సిఐటియూ నేతగా నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కరం కోసం పాటుపడ్డారన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు ముందుండి నడిపారని గుర్తు చేశారు. కార్మిక లోకానికి అయన మృతి తీరనిలోటని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలపై అంజయ్య స్పూర్తితో పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డబీకర్ మల్లేష్, రాంమూర్తి, మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, గాదె పద్మ, వరలక్ష్మి, గోవర్ధన, పరుశురాములు, దేశిరాంనాయక్, కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ఆద్వర్యంలో ఆజాదిగా అమృత్ మహోత్సవ్

భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :

తపస్ యాదాద్రి జిల్లా ఆద్వర్యంలో నేడు 100 పాఠశాలల్లో దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జాతీయ సంఘం అయిన ఏబిఆర్‌ఎస్‌ఎం సూచన మేరకు ఒక్కరోజునే యావత్ భారతదేశంలో సుమారు 2 లక్షల పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా తీసుకుని భరత మాత పూజా కార్యక్రమం నిర్వహించి దేశ స్వాతంత్రం కోసం అమరులైన నాయకులను స్మరించుకుని విద్యార్థుల్లో ఉపాద్యాయుల్లో జాతీయ భావ ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో తపస్ అదనపు ప్రధాన కార్యదర్శి తెర్కలపల్లి పెంటయ్య, జిల్లా అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శి జైని వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్ట్ 01 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## రఘునాథపురం మండలంగా ప్రకటించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

యాదగిరిగుట్ట, ఆగస్టు 1, ప్రభాతవార్త:

యాదాద్రి బువనగిరి జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో భాగంగా రఘునాథపురం గ్రామాన్ని చుట్టూ ఉన్న 12 గ్రామాలను కలుపుకొని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి అన్ని గ్రామాల అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు గాడి పెల్లి శ్రావణ్ కుమార్, వంచ వీరారెడ్డి, వస్పరి ధనలక్ష్మి, విష్ణు, అనురాధ, రాజపేట వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ అర్కాల గాలిరెడ్డి, ఊకంటి బుచ్చిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, ఎంపీటీసీ బుడియా రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, కటకం వెంకటేష్, కటకం స్వామి, బింగి రమేష్, గుర్రం సిద్ధిరాములు, బింగి పాండు, చెన్న నరసింహారావు, కటకం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూపోరాట స్పూర్తి ప్రధాత కాచం కృష్ణమూర్తి

భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :

సిపిఎం జిల్లా కార్యదర్శిగా సూదీర్ఘకాలం పాటు విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాట యోధునిగా ఎన్నో కష్టనష్టాలు వచ్చినా ప్యూడల్ దురాఘతాలకు ఎదురొడ్డి పోరాడిన ఉక్కు మనిషి కాచం కృష్ణమూర్తి అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో కృష్ణమూర్తి వర్దంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు నిర్వహించిన పోరాట ఘట్టాలను స్మరించుకోవడం, వారి ఆశయ సాధన కోసం కృషి చేయడం కార్యకర్తల కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాల్‌రాజు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, మాయ కృష్ణ, గడ్డం వెంకటేశ్, ఆఫీస్ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశ్, కోడెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సంతానం లేదని వ్యక్తి ఆత్మహత్య

**మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 1 ప్రభాత వార్త**

సంతానం కలగడం లేదని మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం నందిపాడులో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందిపాడు గ్రామానికి చెందిన చిమట రాంబాబు (27) తనకు పిల్లలు కలగడం లేదని జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం గడ్డి మందు తాగి వాంతులు చేసుకున్నాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## డ్రైవర్ కుటుంబానికి మాజీ జడ్పీటిసి ఆర్థిక సహాయం



**కట్టంగూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

మండలకేంద్రానికి చెందిన మట్టపల్లి సైదులు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలువిరగడంతో సోమవారం మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి పరామర్శించి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి చెనగోని సతీష్, టిఆర్ఎస్ మండల నాయకులు మిట్టపల్లి శివ, మర్రి రాజరత్నం, ఐతగోని నర్సింహ, గోశిక అంజన్‌కుమార్, సోమగాని రామకృష్ణగౌడ్, గుండు పరమేష్, గుండు శేఖర్, కానుగు శ్రీను, చెరుకు శ్రీను, గంటెకంపు లింగయ్య, ఐతగోని సైదులు, చిక్కుల్ల లింగయ్య, పెద్ది మహేష్, సతీష్, మద్దెల గణేష్ పాల్గొన్నారు.

## చేనేత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ



**నకిరేకల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

నకిరేకల్ పద్మశాలి సంఘం భవనంలో నల్గొండ ఆర్ గో నల్గొండ ఎన్ఆర్ఐ వారు గుంట మగ్గం నేతన్నలకు నిత్యావసర వస్తువులు బియ్యం పంపిణీ చేసి, కష్టకాలంలో నేతన్నలకు అండగా నిలబడ్డారు. ఈ సందర్భంగా నల్లగొండ ఆర్గో సభ్యులు సురేష్ గుప్త మాట్లాడుతూ ఈ గడ్డమీద పుట్టి విదేశాలలో వృత్తిరీత్యా స్థిరపడినప్పటికీ పుట్టిన దేశం మీద ప్రేమతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఈ సంవత్సరం ఆజాద్గా అమృత్ మహోత్సవమును ఈనెల 7న జాతీయ చేనేత ఉత్సవాలను నిర్వహించుకోబోతున్న సందర్భంగా ప్రజలు చేనేత ఖాది వస్త్రాలు కొనుగోలు చేసి చేనేతకు పూర్వం వైభవం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలుకూరి లక్ష్మీనరసయ్య,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దుస్స సత్యనారాయణ, మూడుదుడ్ల సత్తయ్య, గుర్రం అంతయ్య, రాపోలు సుదర్శన్, సుధాకర్, ధర్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## రాములమ్మ మృతి పార్టీకి తీరని లోటు



**డిండి, ఆగస్టు 1 ప్రభాతవార్త**

డిండి మండలం ప్రతాప్‌నగర్ గ్రామానికి చెందిన 5వవార్డు సభ్యురాలు రాములమ్మ మృతి పార్టీకి తీరని లోటు అని దేవరకొండ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం రాములమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు,ఖంఅలీ వైస్ చైర్మన్ మల్లయ్య,భగవంతు రావు,శంకర్,రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎల వంటావార్పు



**డిండి, ఆగస్టు 1 ప్రభాతవార్త**

వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ గత వారం రోజులనుండి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న వీఆర్ఏల దీక్షలు సోమవారం 8వరోజుకు చేరాయి.అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు వీఆర్ఏలకు ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన హామీపేస్కేల్ అర్హత కలిగిన వారికి ప్రమోషన్ 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏలకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నూనె జనార్దన్, మనోహర్, వెంకటయ్య, ప్రసాద్, బుచ్చయ్య, గెల్వలమ్మ, కవిత, లక్ష్మమ్మ, బక్కయ్య, వెంకుల,ు వేంకటేశు, పొలం శ్రీను, శేఖర్, రామస్వామి, లక్ష్మయ్య, పెద్దయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తల్లి పాల వారోత్సవాలు

**తిరుమలగిరి ఆగష్ట్ 01 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బండ్లపల్లి, నీలిబండతండా, ఈదులపాడుతండా, వెలిశాల గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిహెచ్‌వో బిచ్చునాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాన్పు అయిన అరగంటలోపు తల్లి ముర్రుపాలు తాపించాలని, ఆరు నెలల వరకు పుట్టిన శిశువుకు తల్లిపాలు మా త్రమే తా గించాలని, ఎలాంటి పదార్థాలు పెట్టకూడదని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు అదనపు ఆహారం అందిం చాలని వివరించారు. గర్భిణీలు సహజ కాన్పుకై ప్రతిరోజు వ్యాయాయం చేయాలని, ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పు లు కావాలని, ప్రభుత్వం ద్వారా అందించే కెసిఆర్ కిట్, మగ పిల్లవాడికి రూ.12 వేలు, ఆడపిల్లకు రూ.13 వేలు ప్రభుత్వం అందించే పారితోషికాన్ని పొందాలని ఆయన సూచించారు. అనంతరం జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార ్యక్రమంలో డా.మణికంఠ, సూపర్‌వైజర్ షమీమ్, ఖైరున్నీసా, వెలిశాల సర ్పంచ్ వీరయ్య, హెచ్ఎం అశోక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, వెంకటమ్మ, రజిని, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర యాదగిరికి ఉత్తమ అవార్డు

**నాగారం, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఎర్ర యాదగిరి భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. రాజకీయంలో ప్రవేశించి పదవిలో పొందలేకపోయిన ప్రజా సేవలో ఆయన సేవను గుర్తించి మాజీ ప్రధాని 101వ జయంతి సందర్భంగా ప్రముఖ సినీ నటుడు హాస్య నట చక్రవర్తి డాక్టర్ ఆలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళానిలయం సాంస్కృతిక సంఘ సేవ సంస్థవి త్రి న్యాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో ఉత్తమ అవార్డు కి ఎంపికవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ జీవితం ప్రజాసేవకే అంకితం అని ఆయన తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 01 ప్రభాతవార్త**

గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు. సోమవారం పట్టణంలోని గోవిందాపురంలో అంగన్‌వాడీ సెంటర్-1 లో తల్లిపాల వారోత్సవాలనుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చేటటువంటి పోషకాహారాలను గర్భిణీలు, బాలింతలు తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించి వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, సిడిపివో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ హేమాదేవి, కౌన్సిలర్ చిలకబత్తిని సౌజ న్య, తిరుపతమ్మ, వెంకటమ్మ, మౌనిక, సంధ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలి

**చింతలపాలెం ఆగష్ట్ 01 ప్రభాతవార్త**

వీఆర్ఏ జెఏసిల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వీఆర్ఏల మండల అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. రాష్ట్రవీఆర్ఏ జెఏసి కమిటి పిలుపు మేరకు తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారంతో 8వ రోజుకు చేరిందని, మా డిమాండ్లను నెరవేరే ్చంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ సమ్మెలో భా గంగా వంటా- వార్పు కార ్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు ఏలియా, నాగరాజు, కౌసల్య, పుష్పలత, కొండలు తదితరులు పాల్గొనా ్నరు.

## వీఆర్ఏలకు కాంగ్రెస్ మద్దతు

**తిరుమలగిరి ఆగష్ట్ 01 ప్రభాతవార్త**

వీఆర్ఏలకు ఇచ ్చిన హామీలను ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజుల నుండి స్థానిక తహసిల్దార్ కారా ్యలయం ముందు చేస్తున్న వీఆర్ఏల నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతి నిధి అద్దంకి దయాకర్ సోమవారం దీక్షలను సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వీఆర్ఏలకు ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన హామీ, పేస్కేల్ అర్హత కలిగిన వారికి ప్రమోష న్ , 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలు గత వారం రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జితేందర్, కాంగ్రెస్ నాయకులు, వీఆర్ఏలు నాగమల్లేష్, చింతకాయల సత్తయ ్య, నాగేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తమ మధ్య విభేదాలు సృష్టిస్తే సహించం : ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. తాము వార్డుల అభివృద్ధికి మరిన్ని నిధులు కావాలనే ఉద్దేశ్యంతోనే సమావేశానికి గైర్హాజరయ్యామే తప్ప పార్టీకి వ్యతిరేకం కాదని కౌన్సిలర్లు పేర్కొన్నారు. తామంతా కలిసి పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిదేందుకు భాగస్వాములమవుతామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంప్‌కు వెళ్ళిన కౌన్సిలర్లతో భేటి అయ్యి సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు పిల్లిరామరాజు ఆయా వార్డులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పేదలు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**సూర్యాపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

పేదలు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రబుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూ), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) సూర్యాపేట జిల్లా కమిటీల ఆధ్వర్యంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు పేదల ,వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రబుత్వం ఇష్టం వచ్చినట్లు పెంచిన పెట్రోల్, డీజిల్ ,వంటగ్యాస్ ధరల పెంపు మూలంగా పేద, వ్యవసాయ కార్మికులపై మోయలేని భారం పడుతుందన్నారు. రాష్ట్ర ప్రబుత్వానికి ఏమాత్రం పేద, వ్యవసాయ కార్మికుల పైన చిత్తశుద్ధి ఉంటే పేదల ఆధీనంలో ఉన్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఏఐఏ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి యాదగిరి రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మూరగుండ్ల లక్ష్మయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం ,సోమపంగా జానయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దంతాల రాంబాబు ,మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, సిఐటియు జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి ,సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు చిలక రాజు శ్రీను, సిఐటియు పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై మండల సభ ఆగ్రహం

**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 01 ప్రభాతవార్త :**

మంలడంలోని వివిద శాఖల అధికారుల పనితీరుపై మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ కార్యాలంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖపై చర్చను ప్రారంభిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజా సమస్యలపై తమకు సమాచారం ఇవ్వడంలేదని ప్రజాప్రతినిధులన్న కనీస మర్యాద ఇవ్వడంలేదని సభ్యులు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ నానా బూతులు తిడుతున్నారని ఎంపిటిసి యాస కవిత అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని పల్లెర్ల సబ్ స్టేషన్ నుండి కూరెళ్ల ఫీడర్‌కు వెళ్లే విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని తరచు మరమ్మత్తుల పేరుతో విద్యుత్ సరఫరాలో కోత విదిస్తున్నారని సర్పంచ్‌లు బి.ఉప్పలయ్య, లగ్గాని రమేష్, జెడ్పిటిసి కె.నరేందర్‌గుప్త విద్యుత్ అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఉప్పలపహాడ్ గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని ఎంపిటిసి ఎం.వెంకటేశ్వర్లు నెలపై కూర్చుని నిరసన తెలిపారు. కొటికల్‌లో 136 సర్వే నెంబర్‌లో రైతులకు నేటికీ పాస్ బుక్కులు రాలేదని, రైతుభీమ, రైతుబంధు అందడంలేదని సర్పంచ్ కోల సత్తయ్య సభా దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, ఎంపిడిఓ ఆవుల రాములు, వైస్ ఎంపిపి బాషబోయిన పద్మ, తహశీల్దార్ ఎం.జయమ్మ, వివిద శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వ్యవస్థలో వీఆర్ఏల పాత్ర కీలకం: అద్దంకి దయాకర్

**నాగారం, ఆగస్టు 01, ప్రభాతవార్త:**



రెవెన్యూ వ్యవస్థ నిర్వహణలో వీఆర్ఏల పాత్ర కీలకమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బిక్కి శ్రీను, కొంపెల్లి శ్రీను, నరాల వీరయ్య, పత్తేపురం సతీష్, అక్కినపల్లి రమేష్, చింత ధనుంజయ షేక్ జాంగిర్, విజయ్ బాబు, ఏక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో పూజలకు హాజరు కానున్న ప్రముఖులు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

యాదాద్రి బువనగిరి జిల్లా కాచారం( కైలాసపురం)లో రేణుక ఎల్లమ్మ దేవాలయం లో మంగళ వారం రోజున నిర్వహించే పూజలకు ప్రముఖులు హాజరవుతున్నారు అని రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు వంగపల్లి అంజయ్య స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రబుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, అటవీ అభివృద్ధి చైర్మన్ ప్రతాప్ రెడ్డితో పాటు ప్రజా ప్రతినిదులు స్థానిక భక్తులు హాజరవుతారని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే పూజలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు అని ప్రతి ఒక్కరూ తీర్థ ప్రసాదాలు భోజనాలు స్వీకరించాలని అన్నారు.

## సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**పెన్‌పహాడ్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**



మండల పరిదిలోని సింగారెడ్డిపాలెం మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల విద్య నిలయాన్ని దోసపహాడ్ గ్రామంలోని అద్దె భవనంలో నిర్వహిస్తుండగా అక్కడ విద్యసభ్యసిస్తున్న హాస్టల్ విద్యార్థులను ఎలుకలు కరుస్తున్నాయని విద్యార్థులకు అందించే భోజనం పురుగులతో కూడి ఉందని నాసిరకం కూరగాయలను వంటి వడ్డిస్తున్నారని కొన్న ప్రసార మాధ్యమాల్లో వచ్చిన కథనానికి చెల్లించిన మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సోమవారం ఆ విద్య నిలయాన్ని సందర్శించి మాట్లాడారు. ార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేశ్ రావు, నాయకులు నారాయణ ప్రవీణ్రెడ్డి, అణుముళ పూరి శ్రీనివాస్, సందీప్ రాథోడ్, సుంకరబోయిన అచ్చాలు, సతీష్, దామోదర్ రెడ్డి, సద్దల నగేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త: జిల్లాలో 2022 -24 సంవత్సరాలకు గాను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ విలేఖరులకు అందజేసే అక్రిడిటేషన్ కార్డులను మొదటగా జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి తన ఛాంబర్లో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో 383 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. అర్హులైన పాత్రికేయులు అక్రిడేషన్ అందించడం జరుగుతుందని త్వరలో రెండో సమావేశం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు పౌర సంబంధాల అధికారి హాబీబ్ మహమ్మద్, కమిటీ సభ్యులు జి. శ్రీనివాస్ గుప్తా, వజ్జే వీరయ్య, ఐ. రాంబాబు, చంద్ర శేఖర్, పి. శ్యామ్ సుందర్, అంజన్, ఏ. యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పెన్‌పహడ్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల, కళాశాలలో 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు గంటల ప్రాతిపదికన ఆంగ్లభాష బోధించుటకు టి.జి.టి ఇంగ్లీషు పోస్టు ఖాళీగా ఉందాని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుంజా ప్రమీల కోరారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోస్టుకు అర్హతలు బి.ఎ(ఇంగ్లీషు), బిఇడి, టెట్ అర్హత సాధించి ఉండాలని పై అర్హతలు గల ఉపాధ్యాయులు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లుతో పాటు ఒక జిరాక్స్ సెట్తో తేదీ 03.08.2022న కళాశాల కార్యాలయం లో ఉదయం 10:30 నిఖిలకు ఇంటర్వ్యూ, డెమో నిర్వహించబడుతుందని అని ప్రిన్సిపాల్ తెలియజేశారు..

## వైభవంగా శివ పార్వతుల పల్లకీసేవ

**మేళ్ళచెరువు ఆగస్ట్ 01 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణ తొలి సోమవారం సందర్భంగా శివ పార్వతుల పల్లకీసేవా ఉత్సవం, మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, మారేడు దళాలతో అర్చన లు, సప్త హారతులు, గుడిసేవలు, అన న్నప్రసాద వితరణ, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ కమతం సత యనారాయణ, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, పాల్గొన్నారు.

## వెట్టిచాకిరి నుండి విముక్తి కల్పించిన కృష్ణమూర్తి

**తిరుమలగిరి ఆగష్ట్ 01 ప్రభాతవార్త**



తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కాసాని కృష్ణమూర్తి దొరల, రజాకార్ల, పెత్తందార్ల నుండి ప్రజలను విముక్తి చేశారని సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో కాసాని కృష్ణమూర్తి 16వ వర్ధంతిని నిర వ్వహించారు. కార్యక్రమంలో పత్తేపురం యాదగిరి, ఎల్లెంల యాదగిరి, నలుగురి రమేష్, పభాకర్, మల్లయ్య పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరధ నీరు

**నేరేడుచర్లటౌన్ ఆగష్ట్ 01 ప్రభాతవార్త**



నేరేడుచర్లలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రహదారి వెంట నిర్మిస్తున్న డ్రైనేజీలో మిషన్ భగీరధ పైపు పగిలి నీరు వృధాగా పోతుంది. ఈ డ్రైనేజీలో గత రెండు రోజులుగా మిషన్ భగీరధ పైపు పగిలిపోయినప ్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వలన నీరు వృధాగా పోతుంది. ఈ విషయం సంబంధిత అధికారులకు సమాచారం తెలిపినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే మరమ ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## బండి సంజయ్ పాల్గొనే బహిరంగ సభ వద్ద పూజలు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట నుండి బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ మూడో విడత పాదయాత్ర మంగళవారం ప్రారంభం సందర్భంగా యాదగిరిగుట్టలో నిర్వహించే బహిరంగ సభ కోసం సభా ఏర్పాట్లను పరిశీలించి, సభా ప్రాంగణానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావులు పూజలు చేశారు. మధ్యాహ్నం 2:15 గంటలకు యాదగిరిగుట్ట నుండి ప్రజా సంగ్రామ యాత్ర(పాదయాత్ర)ను బండి సంజయ్ ప్రారంభించినట్లు ఆలేర్ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తెలిపారు.

## వినూత్న రీతిలో వంటవార్పు చేస్తూ నిరసన తెలిపిన వీఆర్ఏలు

**సూర్యాపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

వీఆర్ఏ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన హామీ పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె ఎనిమిదో రోజు చేరుకుంది. ఎనిమిదవ రోజు సమ్మెలో భాగంగా వీఆర్ఏ జేఏసీ సూర్యాపేట ఆధ్వర్యంలో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయం ముందు వంట వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా వీఆర్ఏలు చేస్తున్న సమ్మె పని ప్రభావం వలన క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ఆఫీసుల్లో రెవిన్యూ పరిపాలన స్తబ్ధతగా నిలిచిపోయిందని ఇది జగమెరిగిన సత్యం అని అన్నారు. తక్షణమే సీఎం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి: సీడీపీవో

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 1:**



తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని, తల్లిపాలలో సంపూర్ణ అహారం ఉంటుందని సీడీపీవో పద్మావతి అన్నారు. సోమవారం ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని హాలియా-5 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పరిమి రజిని, ఏఎన్ఎమ్ కళావతి, అంగన్‌వాడీ టీచర్స్ కల్పన, వజ్రమ్మ, పుష్పావతి, నర్మద, విజయలక్ష్మి,అ ండాలు అయ పుల్లమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో దొంగలింపు

**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 1:**

హాలియా సాయిప్రతాప్‌నగర్‌లో కొలువై ఉన్న స్వయం భూ శ్రీవెంకటేశ్వరస్వామి అలయంలో అదివారం రాత్రి సౌండ్ సిస్టం, రాగి బిందెలు అపహారణకు గురైన సంఘటన చోటు చేసుకుంది. ఉదయం పూజారి రాఘవచార్యులు దేవాలయం వద్దకు రాగా రాగి బిందెలు, సౌండ్ సిస్టమ్స్ గుర్తు తెఉలియని వ్యక్తులు దొంగలించాని వాటి విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**చిట్యాల, అగస్టు 1 ప్రభాతవార్త**



వీఆర్ఏలు తమకు ఇచ్చిన హామిలను నేరవేర్చాలని డిమాండ్ చేస్తూ గత 9రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిసుతందని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ బాద్యుడు దైదా రవీందర్ విమర్శంచారు. సోమవారం చిట్యాలలోన ఇతహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా శిబిరాన్ని సందర్శించి పార్టీ పరంగా మద్దతు తెలిపారు. ఐదువేల రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బ్లాక్ రిటర్నింగ్ అధికారి పోకల దేవదాసు, పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్స ంహ, పాల శివ, జంపాల వెంకన్న, జిట్ట చిన్నస్వామి తదితరులు ఉన్నారు.

## వ్యక్తిపై దాడి....ఐదుగురు అరెస్టు

**పెద్దఅడిశర్లపల్లి, ఆగష్టు01, ప్రభాతవార్త:**

మొల్కలపండుగలో పరస్పరం దుర్భాషలాడుకుని గొడవపడి ఏడుగురు వ్యక్తులు మరో వ్యక్తిపైన దాడిచేసి తీ వ్రంగా గాయపర్చిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి సమయంలో మండలంలోని మధాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గుడిపల్లి ఎస్ఐ వీరాబబు తెలిపిన వివరాల ప్రకారం మధాపురం గ్రామంలో గత నాలుగు రోజులుగా మొల్కలపండుగ కొనసాగుతుంది. గ్రామానికి చెందిన రామోజీ ఆదే గ్రామానికి చెందిన దేవీలాల్, జీవన్, నవీన్, స్వామి, సురేష్‌ల పట్ల అసభ్యకరంగా మాట్లాడాడని వీరు ఐదుగురు కలిసి అర్ధరాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న రామోజీ ఇంటి మీదకు వెళ్లి తలుపులు తన్ని రామోజీపై దాడిచేసి వంటింట్లోని కత్తితో పలుచోట్ల గాయపర్చారు. రామోజీని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం దేవరకొండ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై రామోజీ భర్య సరిత ఫిర్యాదు మేరకు దాడిచేసిన ఐదుగురిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పసి పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవి

**చింతపల్లి ఆగష్ట్ 01 ప్రభాతవార్త**

తల్లిపాలు బిడ్డలకు ఎంతో శ్రేష్టకరమైనవి జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీ ణ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలకే ంద్రంలోని తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మండలకేం ద్రంలో ర్యాలీని ప్రారంభించి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ మె మాట్లాడుతూ పుట్టిన ప్రతి పసిబిడ్డకు తల్లి ముర్రుపాలు అందించినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వికలాంగులైన బాల, బాలికలకు ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం అం దిస్తున్న న్యూట్రిషన్ కిట్‌లు చిన్నారులకు అందజేశారు. తల్లిపాలల్లోనే పోషక విలువలు కలిగి ఉంటాయని, తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి పౌష్టికాహారం తీసుకొని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీ మహి ళలు ఆపరేషన్లు చేయించుకోకుండా సాధారణ డెలివరీ కోసం ఎక్కువగా ప్రయత్నించాలన్నారు. ఆరు నెలల వరకు పసి పిల్లలకు తల్లిపాలు ఇవా ్వలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సేవలు మరువలేమని వారు పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో సిడిపివో లావణ్యకుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

**చందంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం చందంపేట మండలం పోలెపల్లి గ్రామంలో శ్రీ సీతారమచంద్ర స్వా మి మరియు శివాలయంలో ఎమ్మె ల్యే రవీంద్రకుమార్ ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధి పెద్ద పీట వేసిందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ, ఏర్పుల గోవింద్ యాదవ్, రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని ఆర్డీవో కార్యాలయం ముట్టడి



**దేవరకొండ, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

దేవరకొండ నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని సోమవారం దేవరకొండ పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఐబీ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మూడు సంవత్సరాల కిందట పూర్తయినప్పటకి అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళను ఇవ్వకపోవడం స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పట్టించుకోవడం అర్హులైన లబ్దిదారులకు గుర్తించకపోవడం బాధాకరమన్నారు. గతంలో ఎన్నోసార్లు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇప్పటికైనా అర్హులైన నిరుపేదల వారందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి ల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమోని రాములు, ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, కేతావత్ లాల్‌నాయక్, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి కళ్యాణ నాయక్, బెజవాడ శేఖర్, పట్టణ అద్యక్షులు గుండాల అంజయ్య, పబ్బు సైదులు, రమేష్, బహదూర్‌సింగ్, అంజి నాయక్, సాంబశివుడు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు



**దేవరకొండ, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసాగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలానికి చెందిన 73 మంది లబ్దిదారులకు రూ. 73లక్షలు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం అని కొనియాడారు. సీఎం కేసిఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతోమంది పేద కటుంబాలకు పెళ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, యాసాని రాజవర్ధన్, మోహన్‌కృష్ణ, ఏర్పుల గోవిందు, అనంతగిరి, శంకర్‌నాయక్, మున్నయ్య, రాములు గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కొండమల్లేపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ రమావత్ జ్యోతి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కేశ్యాతండా గ్రామపంచాయితీలో వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీ, ఖాళీగా ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు, గడ్డి మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మురికి కాలువలో చెత్త, చెదారం వేస్తే మురుగు నీటి ప్రవాహానికి ఆటకం కలిగి తద్వారా దోమల వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ ఇతర వ్యాధులు దోమల వల్ల సంక్రమిస్తాయని అందువల్ల జాగ్రత్త వహించి నీటి నిల్వలు ఉండకుండా చేసుకోవాలని సూచించారు. ఆమె వెంటటిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రూనాయక్, పంచాయితీ సిబ్బంది తదితరులున్నారు.

# విఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**మాడ్గులపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

తెలంగాణ రా ష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ శాఖలో గ్రామ సహాయకులుగా పనిచేస్తున్న విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యద ర్శివర్గ సభ్యుడు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశా రు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత కొంతకాలంగా మాడ్గుల పల్లి మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారా దీక్ష చేస్తున్న విఆం ఏకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండి చట్టం ప్రకారం విఆర్ఏలకు కనీస వేతనాలు అందించి ఆదుకోవాలని సిఎం కేసిఆర్‌ను కోరారు. ఈకార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనిశశిధర్‌రెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దబ్బికార్ మల్లేష్, సిపిఎం పార్టీ మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ విఆర్‌వోల సంఘం ప్రధాన కార్యదర్శి జూలకంటి ప్రణీత, వెంకన్న, నగేష్, మృదుల, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి




**వేములపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేయడం కోసం ఆయన అడుగుజాడల్లో నడవాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యుడు రెమిడాల పరుశరాములు అన్నారు. సోమవారం మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించి ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన ఇస్రం శ్రీనివాస్‌ను కెవిపిఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సాధించుటకు ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వేములపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి రవి, ఇస్రం సైదులు, వెంకట్, కందుకూరు చంటి, ఇస్రం మధు, బొంగరాల కిట్టయ్య, బొల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**నాగార్జునసాగర్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార ఎన్నికల జూనియర్ ఇన్‌స్పెక్టర్ జ్యోస్నా అన్నారు. నందికొండ పైలాన్ కాలనీలో మత్స్యకారుల మహిళా సంఘాల నూతన కార్యవర్గ నియామకాన్ని సోమవారం చేపట్టారు. అధ్యక్షురాలుగా యాదమ్మ, కార్యదర్శిగా లక్ష్మమ్మ, ఉపాధ్యక్షురాలుగా లక్ష్మిని నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటీల ద్వారా అన్ని వర్గాల వారి అభివృద్ధికి ప్రభుత్వం సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తుందని పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వంట వార్పు చేస్తూ విఆర్ఏలు నిరసన



**ఆలేరు టౌన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

తమ సమస్యల్ని పరిష్కరించాలంటూ ఆలేరు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఎలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారంతో 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా విఆర్ఎలు వంట వార్పు చేస్తూ నిరసన తెలిపారు. విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు రసమల సంతోష్ మాట్లాడుతూ, తమకు రూ.21 వేల జీతం, నామినీలకు ఉద్యోగ అవకాశం, అర్హులైనవారికి ఉద్యోగ ఉన్నతి కల్పించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా రిలే నిరాహార దీక్షలు చేసి న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొమ్మేలా శ్రీనివాస్, మధు, బంగారయ్య, భాస్కర్,సురేష్, సంపత్, శ్రీకాంత్, వెంకటేష్, రమేష్, అసిఫ్, తేజ, కార్తీక్, చక్రపాణి, సురేఖ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**ఆలేరుటౌన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో మూడో వార్డుకు చెందిన వడ్డేమాన్ సత్తమ్మ, ఎండీ బాబు మియా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మాజీ ఎంపీటీసీ జైహినుదిన్, మహిళా అధ్యక్షులు పాము అనిత, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు సుంకరి విక్రమ్, యూత్ ఉప అధ్యక్షులు కాసుల బాస్కర్, ఖాదర్, చాగంటి ఎలయ్య, ఐల లత, ఎన్ఎస్‌యూఐ టౌన్ అధ్యక్షులు జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల దీక్షకు జర్నలిస్టుల మద్దతు

**ఆత్మకూర్(ఎస్), ఆగస్టు 01, ప్రభాతవార్త:**

తమ సమస్యల పరిష్కారం కోసం వీఆర్ఏలు గత వారం రోజులుగా చేపడుతున్న నిరాహార దీక్షకు ఆత్మకూరు మండల జర్నలిస్టులు సోమవారం సంఘీభావం తెలిపారు. వీఆర్ఏల చె వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ప్రబుత్వం వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన జర్నలిస్టులు. భూపతి రాములు జంగా జానయ్య, జలగం మల్లేష్, మూల వెంకటగిరి, ఎరుకల సైదులు, వీఆర్ఏలు వెంకట్, సైదులు, ముత్తయ్య, కవిత, సైదా, పాపయ్య, నాగయ్య, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# లెవి బియ్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త:**

లెవి బియ్యాన్ని సాధ్యమైనంత త్వరితగతిన పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించాలని పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి వి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయితీలోని లక్ష్మీసాయి రైస్‌మిల్లులో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరకు చెల్లించి రైతుల వద్ద నుండి సేకరించిన ధాన్యం లెవి బియ్యంగా మార్చి మర పట్టి ఉప్పుడు బియ్యం, ముడి బియ్యాన్ని భారత ఆహార సంస్థకు నిర్ణీత సమయ అప్పగించాల్సిన అవసరం ఎంతైన ఉందని సూచించారు. ఆయన వెంట పౌరసరఫరా శాఖ ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహాశీల్దార్ మాచన రఘునంద న,ఏసిఎంవో నిత్యానందం తదితరులు ఉన్నారు.

## రైస్‌మిల్లులు తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాల అధికారులు

చింతపల్లి ఆగష్ట్ 01 ప్రభాతవార్త

వరి ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే చర్యలు తప్పవనిజిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సహాయ పౌరసరఫరాల అధికారి నిత్యానందం అన్నారు. సోమవారంచింతపల్లి మండలపరిధిలోని వెంకటసాయి రైస్ మిల్లును సందర్శించారు. 2021-22కు ఖరీఫ్ ధాన్యం త్వరితగా బియ్యం తయారు చేసే ఎఫ్‌సిఐకి పంపాలని మిల్లర్స్ యాజమానులు రాఘవేంద్ర, రామకృష్ణ, వెంకన్నలను వారు ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ ఆర్ఐ హబీబ్, దేవరకొండ నియోజకవర్గం రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మిల్లర్స్ యాజమానులు రాఘవేంద్ర, రామకృష్ణ, వెంకన్న, చింతపల్లి ఆర్ఐ యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ప్రోత్సాహకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం అందజేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 4.94 లక్షలు, మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ. 2.54 లక్షల వ్యయంతో దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ యాజమాన్యం సమకూర్చిన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, షూస్, హార్లిక్స్ పొట్లాలను ఆమె సోమవారం ఎంపిటిసి సభ్యురాలు దుబ్బ పద్మకుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్‌లతో కలిసి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు బత్తుల నర్సింహగౌడ్, బుస్సు మధుసూదన్, ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నరసింగరావు, దివీస్ పరిశ్రమ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్. సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సత్తిరెడ్డి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వేముల పరామర్శ

చిట్యాల రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త



మండలంలోని వేంబావి గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అద్దెల లింగారెడ్డిల సోదరుడు తెరాస నాయకుడు అద్దెల సత్తిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ గ్రామంలోని మృతుని నివాసంలో సోమవారం జరిగిన సత్తిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని కోల్పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కాటం వెంకటేశం, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొన్న వారిపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టౌన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:

పిఏపల్లి మండలం పోతిరెడ్డిపెల్లి గ్రామానికి చెందిన కొంత మంది ప్రభుత్వ భూమిని సర్వే నెం. 179లో ఉన్న భూమిని అక్రమంగా పట్టా చేసుకొన్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకొని ఆ భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకొని స్మశాన వాటికకు, రైతు వేధికకు, ఆట స్థలాలకు, ప్రకృతి వనాలకు తదితర అవసరాలకు వినియోగించుకోవాలని గ్రామ వార్డు సభ్యులు పిట్టల యాదగిరి, నల్ల విష్ణు, వ్యవసాయ కార్మిక సంఘాల అధ్యక్షులు ఎల్ శ్రవణ్‌కుమార్, దండెంపల్లి సత్తయ్య తదితరులు డిమాండ్ చేశారు. సోమవారం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వెంటనే స్పందించి ఆక్రమణకు గురైన భూమిని స్వాదీనం చేసుకొని ప్రజల అవసరాలకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఐలయ్య, బొల్లుగిరి నర్సింహ్మా, సరోజ, ఆనంద్, సైదులు, విజ్ఞేశ్వర్, జిలకర వెంకటయ్య, జిలకర కృష్ణయ్య, తాళ్ళ నాగయ్య, తాళ్ళ మల్లయ్య, కలమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులకు అక్రిడేషన్ కార్డులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నల్లగొండ, ఆగస్టు 01, ప్రభాతవార్త:



2022-24 సంవత్సరాలకు గాను పత్రిక విలేఖరులకు అందజేసి అక్రిడేషన్ కార్డులను మొదటగా జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తన చాంబర్‌లో నల్లగొండ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటి సభ్యులకు అందజేశారు. మొదటి విడతగా 614 అక్రిడిటేషన్‌కార్డులను మంజూరు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు పి. శ్రీనివాస్, కమిటి సభ్యులు మధుసూదన్, జయ శంకం పాల్గొన్నారు.

## అనాధ చిన్నారులకు నిత్యావసర సరుకుల పంపిణీ అభినందనీయంః చిట్టిపోలు యాదగిరి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 1ః

హాలియా మున్సిపాలిటీలోని అనాధ అశ్రమం చిన్నారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం అభినందనీనయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి అన్నారు. సోమవారం హాలియా గ్రేటర్ వాసవి కల్బ్ అధ్యక్షుడు కొండూరు శోభన్బాబు జన్మదినం సందర్భంగా అశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ లాంటి వేడుకలను చిన్నారుల మధ్య నిర్వహించుకుంటే బాగుటుందన్నారు. అనాధ చిన్నారులకు తమ వంతు సమాయం అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. అంతకు ముందు సాయిమందరంలో కేక్‌ను కట్‌చేసి భక్తులకు ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, కందుకూరి సైదులు, సముద్రాల అరవింద్, పేట్నకోట శ్రీనివాస్, మిర్యాల క్షేత్రయ్య, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, తేలపోలు శేఖర్, చీదళ్ల లింగయ్య, యాద ఈదయ్య, వెంపటి శ్రీనివాస్, చిట్టిపోలు వెంకన్న, కొండూరు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ప్రదీప్, వెంకన్న, శ్రీరామ్, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాటల ఆల్బమ్‌ను రిలీజ్ చేస్తున్న సమ్మతమే డైరెక్టర్ కంకణాల గోపీనాథ్‌రెడ్డి

చింతపల్లి ఆగష్ట్ 01 ప్రభాతవార్త

హైద్రాబాద్‌లో తమ నివాసంలో సమ్మతమే సినీ డైరెక్టర్ కంకణాల గోపీనాథ్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నా ంపల్లి రైతుబంధు సమితి కన్వీనర్ ఎరుదొడ్ల రవీందర్‌రెడ్డి ఇరువురు కలిసి జై న్యూస్ ఎంటర్‌టైన్‌మెంట్‌వారు త ప్పంతా నాదే అనే పాట ఆల్బమ్‌ను సోమవారం డైరెక్టర్ గోపీనాథ్‌రెడ్డి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ యువత నేటి సమాజాన్ని తీర్చిదిద్దే నూతన గీతాలు ఉత్సాహవంతమైన యువకులుకొత్తదనంతో ముందుకు తీసుకు రావాలని సూచించారు. అదేవిధంగా సామాజిక పాటలతోపాటు సమాజ మార్పుకోసం కొత్త ఒరవడి సృష్టించే గీతాలు తెరపైకి తీసుకు రావాలని యువకులకు సూచించారు. అదేవిధంగా పల్లె పాటలు, జానపదాలతో ముందుకు వచ్చి మరిన్ని కొత్త ఆల్బమ్‌లు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్బమ్ చేసిన నటీనటులు కొండల్, అర్చన, డైరెక్టర్ కాశి, లిరిక్స్, సింగర్ చౌహాన్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

రాజపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం దూదివేంకటపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీల నుండి సోమవారం చేరారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ధూదివెంకటాపూర్ ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు ఆధ్వర్యంలో యువత, గ్రామానికి చెందిన టీఆరెస్ పార్టీ వార్డు సబ్యుడు బలరాం కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య చేస్తున్న సేవ కార్యక్రమలు చూసి, అటు తెలంగాణలో, ఇటు ఆలేరులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పల్లె పల్లె అభివృద్ధి జరుగుతుందని బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరామని అన్నారు. సోమవారం పార్టీ లోకి చేరినావారిలో నడిమింటి హరిబాబు, వంకాళ్ళ రమేష్, వంకోళ్ళరాజు, వంకోళ్ల ఎల్లేశ్, నడిమింటి బాలరామ్, నరేష్, సిద్ధులు, దగ్గుల, శివకుమార్, కరుణకార్, ఎర్రోళ్ల రాజు, రఘు, కనికేశ్, నరేష్, జలకొండ మానోజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

## జగన్నాధరావు మృతి పార్టీకి తీరనిలోటు: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, అగస్టు ప్రభాతవార్త

పట్టణంలోని హనుమాన్‌పేట మాజీ కౌన్సిలర్ కుపాల జగన్నాధరావు(75) అదివారం రాత్రి మృతి చెందాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జగన్నాధరావు నివాసానికి చేరుకొని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి అంతిమయాత్రంలో పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ జగన్నాధరావు మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), పద్మశెట్టి కోటేశ్వర్‌రావు, సుబ్బారావు, అంజనేయరాజు, వజ్రం, సాధినేని శ్రీనివాస్‌రావు, ఘంటా శ్రావణ్‌రెడ్డి, కంఇచ సత్యనారాయణ, మల్లయ్య, చిలుకూరి శ్యామ్, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట బాధితులను ఆదుకోవాలి

భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :

వరదల్లో పంట నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదల కారణంగా మరణించిన రైతులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పంటనష్టపోయే బాధితులకు పరిహారం చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫి చెయ్యకపోవడం విచారకరమని, ఇప్పటివరకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని తెలంగాణలో 33 జిల్లాల్లో వరదల కారణంగా వేల ఎకరాలు పంటలకు బారీ నష్టం వాటిల్లిందన్నారు. వేల కోట్ల పంట నష్టం జరిగినా ముఖ్యమంత్రి వరద ప్రాంతాలను సందర్శించకపోవడం సోచనీయం అన్నారు. ముంపు ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు, వంతెనలు పూర్తిగా దెబ్బతిన్నాయని, యుద్ధప్రాతిపదికను పునరుద్దరించాలన్నారు. ఈ నెల 5న జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రను జయప్రదం చేయండి

భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం ప్రారంభం అవుతున్న 3వ విడత ప్రజా సంగ్రామ యాత్రను జయప్రదం చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావంత్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని, ఆయనతో పాటు పర్యాటక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి యాత్రలో పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సంజయ్ మంగళవారం ఉదయం యాదగిరిగుట్టపై పూజలు నిర్వహించి 10 గంటలకు నిర్వహించే బహిరంగ సభలో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం పాదయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు.

## ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు సాధించిన మనీష్‌కు సన్మానం

రాజపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:

రాజపేట మండల కేంద్రానికి చెందిన ఉప్పల మనీష్ ఇంటర్ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడంతో రాజపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం పాల్గొని మనీష్‌ను అభినందించారు. హైదరాబాద్ నిజాంపేటలోని ఇంపల్స్ కాలేజీలో టాప్ లో నిలిచి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన మనీష్ కు ఎస్ఎస్‌సి వరకు చదివిన ఎస్‌పిఆర్ ఘట్కేసర్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ కోశాధికారి కనకుంట్ల శేఖర్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బీరు శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు వెంట రమేష్, కార్యదర్శి భూపతి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, సంయుక్త కార్యదర్శిలు చిన్నం బాలరాజు, సురేష్‌లు పాల్గొని అభినందించారు. రాజాపేటకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఉప్పల మనీష్ లక్ష్యాన్ని సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మనీష్ తల్లిదండ్రులు ఉప్పల స్వప్న రమేష్‌లను ఈ సందర్భంగా అభినందించారు.

## బిఎల్‌ఓలకు శిక్షణ

మోటకొండూర్, ఆగస్టు 01 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని సబ్‌రిస్ట్రార్ తహశీల్దార్ కార్యాలయంలో బూత ఆఫీసర్లకు ఫారం నెంబర్లు 6, 6బి, 7, 8 మరియు గరుడ యాప్‌పై శిక్షణ ఇచ్చినట్లు సబ్‌రిజిస్ట్రార్ తహశీల్దార్ జ్యోతి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి సురేష్, ఆర్ఐ సునీల్‌కుమార్, బిఎల్‌ఓలు పద్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు నూతన లైసెన్స్‌ల పంపిణీ

కోదాడ రూరల్, ఆగస్టు 1
ప్రభాతవార్త



మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో సోమవారం 25 మంది గీత కార్మికులకు నూతన లైసెన్స్‌లను గౌడ సంఘాల జెఎసి అధికార ప్రతినిధి కెఎల్ఎన్ ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులందరికీ లైసెన్స్‌లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని, టిఎఫ్‌టిలను టిసిఎస్‌లుగా మార్చుకోవాలని, లైసెన్స్‌లు లేని వారు లైసెన్స్ కోసం ధరఖాస్తులు చేసుకోవాలని, రెన్యువల్ విధానం కూడా 10 సంవత్సరాలు చేయడం కూడా కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు కారింగుల నాగయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ నరసింహారావు, కార్యదర్శి కారింగుల నర్సింహారావు, బెల్లంకొండ రామచంద్రయ్య పాల్గొన్నారు.

## విఆర్ఎల సమ్మెకు బిజెపి నాయకుల మద్దతు

నడిగూడెం, ఆగస్టు 1
ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఆర్ఎలు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మెకు 8వ రోజైన సోమవారం మండల బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎస్‌కె లతీఫ్ మాట్లాడుతూ విఆర్ఎల సేవలను విస్తృతంగా ఉపయోగించుకుంటూ వారు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం భాదాకరమన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా సభ్యులు పరబ్రహ్మాచారి, మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, బండారు శోభారాణి, విఆర్ఎలు పాల్గొన్నారు.

## మత్స్యపారిశ్రామిక ఎన్నికను అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మునగాల, ఆగస్టు 1 ప్రభాతవార్త

కలకోవ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికను జరగకుండా అడ్డుకుని, ఎన్నికల అధికారుల వాహనాలపై రాళ్లు వేసి ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కలకోవ గ్రామంలో కొంత మంది అరాచక శక్తులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంతో సంబంధం లేనటువంటి వ్యక్తులు జూలై 31న ఎన్నికలు నిర్వహించడానికి వచ్చిన అధికారి వాహనంపై పోలీసుల సమక్షంలోనే రాళ్లు వేసి అధికార పార్టీ నాయకుల అండదండలతో అధికారిని బెదిరించారని, గతంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు జరగకుండా అడ్డుకున్నారని, ఇట్టి విషయంపై మాజీ అధ్యక్షుడు అనంతు గురవయ్య హైకోర్టు ఆశ్రయించడంతో ఎన్నికలు జరపమని హైకోర్టు సంబంధిత అధికారులకు ఆర్డర్ ఇచ్చిందని, ఇట్టి ఎన్నికల కమీషన్ ఎన్నికల అధికారిని నియమించగా అట్టి అధికారిని లెక్కచేయకుండా ఎన్నిక జరగకుండా ఆటంకం కలిగించి అధికారిపై దాడి చేశారని, దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి చందా చంద్రయ్య, ఎస్‌కె సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, జె. విజయలక్ష్మి, స్టాలిన్‌రెడ్డి, మండవ వెంకటాద్రి, రామకృష్ణారెడ్డి, కొంపెల్లి లింగయ్య, బుర్రిబాబు, అనంతు గురవయ్య, నాగేశ్వరరావు, లింగయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి

అనంతగిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని రైతాంగం అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి అందె సతీష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయశాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో రైతులకు 330 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు సబ్సిడీపై రైతులకు అందజేశామని తెలిపారు. అదే విధంగా రైతుబంధు పథకం కింద మండల వ్యాప్తంగా 10,342 మంది రైతులకు రూ. 11,20,04,277లను రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 6857 మంది రైతుల రైతు భీమా నెంబర్లు రెన్యువల్ చేసినట్లు తెలిపారు. జూన్ 22, 2022 లోపు వచ్చిన 503 పాస్ పుస్తకాలకు గాను 293 మంది రైతుల యొక్క వివరాలను, రైతు భీమా నెంబర్లు ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. సర్వే నెంబర్‌ల వారీగా వానాకాలం సీజన్‌లో పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా క్షేత్ర పర్యటన నిర్వహించి వెదజల్లే పద్ధతిలో వరి సాగు, అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విఆర్ఎల సమ్మెకు మద్దతు తెలిపిన ప్రియదర్శిని

కేతేపల్లి, ఆగస్టు 1
ప్రభాతవార్త



మండల కేంద్రంలో గత ఎనిమిది రోజులుగా విఆర్ఎలు తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం బిఎస్పీ పార్టీ తరపున వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కొవ్వూరి రంజిత్, నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్, మాదగోని రవీందర్, మర్రి శోభ, అంతటి వెంకటేశ్వర్లు, మాదాల సరిత, సైదులు, రవి, జటంగి వెంకన్న, వంగూరి అశోక్‌కుమార్, మేకల తేజ, ధరమల్ల గీత, మునుగోటి రాజేశ్వరి, సయ్యద్ ఆలీ, చల్ల సత్తయ్య, చింతమల్ల అంజయ్య, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులంతా భాధ్యతగా పనిచేయాలి

పెద్దవూర, ఆగస్టు 1
ప్రభాతవార్త



ఉపాధ్యాయులు భాధ్యతగా పనిచేసినప్పుడే పాఠశాలల అభివృద్ధి జరుగుతుందని ఎంపిపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలను ఆమె పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపిడివో దుబ్బ శ్యామ్, మండల విద్యాధికారి బాలునాయక్, మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్, కెజిబివి ఎస్‌వో జ్యోత్స్న, నాగలక్ష్మి, ఆర్‌పిలు దేవేందర్, నరసింహ, నరేందర్, దుర్గాప్రసాద్, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

చండూరు రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త




పాలకులు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఎఐటియుసి జాతీయ కార్యవర్గ సభ్యులు ఉజ్జిని రత్నాకర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం చండూరు మార్కెట్ యార్డులో జరిగిన చండూరు మండల 9వ మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలనా కాలంలోనే ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలు నేటి పాలకులు తుంగలో తొక్కుతూ పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు నలపరాజు సతీష్‌కుమార్, వైస్ ఎంపిపి మందడి నరసింహారెడ్డి, ఎఐటియుసి మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, మండల కార్యదర్శి జెల్లా శ్రీను, చెనగాని వెంకన్న, భూతరాజు శ్రీను, బలుసుల సైదులు, పి. రవి, ఎన్. శంకర్, ఎండి జావేద్, యాదయ్య, జగన్, వెంకన్న, రమేష్, పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిపి

నాంపల్లి, ఆగస్టు 1
ప్రభాతవార్త



మండలంలోని మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలలను సోమవారం ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం రికార్డులు, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. విద్యార్థుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శేషుకుమార్, పెద్దాపురం సర్పంచ్ యాదమ్మ సైదులు, సర్దార్ నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ కవిత వేలాద్రి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్‌కు కుర్చీల బహూకరణ

నడిగూడెం, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రానికి గ్రామానికి చెందిన బాదె రవి సోమవారం రూ. 1200 విలువ చేసే రెండు కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉపనిర్వహణ అధికారి మాట్లాడారు.

## బిజెపిపై ఒత్తిడి తీసుకురావాలి

మర్రిగూడ, ఆగస్టు 1
ప్రభాతవార్త




ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరహార దీక్ష సోమవారం ఏడవ రోజు కొనసాగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి జిల్లా తిరుమలేష్, అధ్యక్షుడు దామెర సత్తయ్య, ఉపాధ్యక్షుడు గ్యార శ్రీనివాస్, ముదిగొండ రమేష్, జిల్లా రాములు, వెంకటయ్య, పల్లె దినేష్, అణెపాక శరత్, పాల్గొన్నారు.

## అర్హులందరికి ఆసరా పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

కనగల్, ఆగస్టు 1
ప్రభాతవార్త



మండలంలోని అర్హులందరికి ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు కొండా నరేందర్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఈసి మెంబర్ ఆదిమళ్ల సైదయ్య, నియోజకవర్గ ఇంచార్జి నకిరేకంటి కార్తీక్‌గౌడ్, అంకెపాక శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు చింత శివరామకృష్ణ, ఉపాధ్యక్షుడు పెరిక అభిలాష్, పాల్గొన్నారు.

## ఎడమ కాలువకు నీటి విడుదలను పెంచాలి

నిడమనూరు, ఆగస్టు 1
ప్రభాతవార్త



నాగార్జున సాగర్ ఎడమ కాలువకు ప్రభుత్వం విడుదల చేసిన 700 క్యూసెక్కుల నీరు ఆయకట్టులోని నారుమళ్లకు సరిపోవడం లేదని 6-10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తేనే నారు మడులు పెరిగే అవకాశం ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజన్నగూడెం సర్పంచ్ ముంగిశివ మారయ్య, ఊటుకూరు సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు

పెద్దవూర, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని రామన్నగూడెం తండాలో సోమవారం గిరిజనులు తీజ్ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. 9 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పెళ్లి కాని గిరిజన యువతులు భక్తిశ్రద్ధలతో వెదురుబుట్టలలో గోధుమలు చల్లి పూజలు చేస్తారు. ఆ సందర్భంలో భాగంగా సోమవారం డప్పు చప్పుళ్లతో బంధుమిత్రులతో మొలకొత్తిన వెదురు బుట్టలను ఊరేగింపుగా తీసుకుని గంగలో కలిపారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ చీనా నాయక్ మాట్లాడుతూ ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద, కోళ్ల సంపద, చిన్నారులకు ఎలాంటి రోగాలు రాకుండా నియమ నిష్టలతో దేవుడిని పూజించిన తరువాత ఊరేగింపుగా తీసుకుళ్లి గంగమ్మ ఒడిలో కలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, ఆర్. నరేష్, ఆర్. జెఎల్‌సింగ్, ఆర్. శంకర్, పాల్గొన్నారు.

## తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ

నడిగూడెం, ఆగస్టు 1 ప్రభాతవార్త

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 30 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా స్థాయి రిసోర్స్‌పర్సన్ గుణగంటి శ్రీను, పర్యవేక్షణ అధికారులు రాంబాబు, మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమ ఉద్దేశించి తగు సలహాలు, సూచనలు అందించారు. ఈ నెల 15 నుండి ప్రాథమిక స్థాయి పాఠశాలలో 1-5 తరగతులకు సంబంధించి తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో నిర్దేశించిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు సాధించి అందరికీ నాణ్యమైన, గుణాత్మక విద్యనందించాలని కోరారు. తరగతుల వారీగా వార్షిక ప్రణాళికలు, యూనిట్, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకుని విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్‌లుగా బాణోతు రామా, గునగంటి నర్సింహారావు, కోటయ్య, శేఖర్ వ్యవహరించారు.

# పిల్లల్లో లోపాలు సరిచేసుకునేందుకు మెటీరియల్ దోహదం: కలెక్టర్



**యాదగిరిగుట్ట, ఆగస్టు 1, ప్రభాతవార్త:**
యాదాద్రి బువనగిరి జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలలో లోపాలు సరిచేసుకునేందుకు అవసరమైన మెటీరియల్‌ను బంజారా మహేంద్ర స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆనంద్ అందించడం అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన బాల్స్ అందించగా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి ఐఈఆర్‌టిలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లాటరీ సిస్టం ద్వారా కేటాయింపులు

## జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి

**సూర్యాపేట, ఆగస్టు 01, ప్రభాతవార్త:**
జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి జిల్లాలో ఉన్న వీఆర్‌ఏలను ఇతర ప్రభుత్వ శాఖలలో లాటరీ సిస్టం ద్వారా కేటాయింపులు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెకట్టన యస్. మోహన్‌రావుతో కలసి కేటాయింపులపై లాటరీ సిస్టంను ప్రారంభించి సంబంధిత సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 209 మంది వీఆర్‌ఓలను ప్రభుత్వ ఉత్తర్వులు 121 ద్వారా జిల్లాలో 38 శాఖలలో పారదర్శకంగా లాటరీ సిస్టం ద్వారా కేటాయింపు చేసి విధులలో చేరే ఉత్తర్వులను సిద్ధం చేయడంతో పాటు ఆయా శాఖాధికారులు సిబ్బందిని విధులలో చేర్చుకొని నివేదికలు అందజేయాలని ఆదేశించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాజేంద్ర కుమార్, కిషోర్‌కుమార్, వెంకరెడ్డి, ఏఓ శ్రీదేవి, డిఏఓ రామారావు నాయక్, డిహెచ్‌ఓ శ్రీదర్‌గౌడ్, రెవెన్యూ సిబ్బంది తదితరరలు పాల్గొన్నారు.

# దొంగ అరెస్టు

**భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :**
గత నెల 30న భువనగిరికి పని నిమిత్తం వచ్చిన తుక్కాపురం గ్రామానికి చెందని రాసాల బీరయ్య తుక్కపురం వెళ్ల క్రమంలో ఆటోఎక్కి బాయికి వెళ్లే క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి చెవికి ఉన్న బంగారు పోగు, వెండి మొలతాడును లాక్కుని, జేబులో ఉన్న డబ్బులు తీసుకుని చంపెస్తానని బెదిరించిన సంఘటనలో నింధితులైన పచ్చర్లబోడు తండాకు చెందిన కునుసోతు లింగుని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏసిపి సైరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కాగా బస్టాండ్‌లో అనుమాస్పదంగా తిరుగుతున్న లింగుని అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం బయటపడింది. కాగా ముద్దాయి గతంలో నందనం మహిళా హత్య కేసులో చౌటుప్పల్ పిఎస్ కీసర పరిధిలో పలు దోపిడి కేసుల్లో నింధితుడిగా ఉన్నాడు. డిసిపి కె.నారాయణరెడ్డి, ఏసిపి వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో పట్టణ ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణ, డిటెక్టీవ్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటయ్య, క్రైమ్ సిబ్బంది వై.వినోద్, ఈ.మహేష్, అభినందించారు.

# ఘనంగా గార్లపాటి జితేందర్ కుమార్ గుప్తా జన్మదిన వేడుకలు

**నల్లగొండ టౌన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**
బిజెపి నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జి గార్లపాటి జితేందర్‌కుమార్‌గుప్తా జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలోని విటి కాలనీలోని తన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు జితేందర్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ జితేందర్‌కుమార్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకొని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్లమెంటరీ ఇంచార్జ్ గార్లపాటి జితేందర్‌కుమార్‌గుప్తా, నాయకులు పల్లెబోయిన శ్యాంసుందర్, మొరిశెట్టి నాగేశ్వరావు, పోతెపాక సాంబయ్య, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లు, రెస్టారెంట్లలో మున్సిపాలిటీ సిబ్బంది తనిఖీలు

**కోదాడ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**
మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని రెస్టారెంట్లు, హోటళ్లపై పురపాలక సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అపరిశుభ్రంగా ఉన్నటువంటి పరిసరాలు, నిల్వ ఉన్న చికెన్, బిర్యానీలో వాడే రంగులు పాడై ఉన్నాయని గుర్తించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను వినియోగిస్తున్న రెండు హోటళ్లకు జరిమానాలు విధించారు. ఒక్కొక్క హోటల్‌కు రూ. 5 వేల చొప్పున జరిమానా విధించినట్లు కమీషనర్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమైనందున వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పట్టణంలోని హోటళ్ల యజమానులందరూ నియమ నిబంధనల మేరకు హోటళ్లను శుభ్రంగా ఉంచడంతో పాటు తాజా చికెన్, ఇతర కూరగాయలు, ఆహార పదార్ధాలను మాత్రమే వినియోగించాలన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించకుండా హోటళ్లు నిర వ్రహించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆకస్మిక



తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుములు విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌సె ప్క్టర్ యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, హెల్త్ అసిస్టెంట్ రవితేజ, జవాన్లు సైదులు, రమేష్, మాధవరావు, కిరణ్, పుల్లయ్య, జగదీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల వారికి న్యాయం : ఎమ్మెల్యే



**నల్లగొండ టౌన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడా ఎవరూ ఊహించని పథకం దళిత బంధు అని ఈ పథకం ద్వారా దళిత వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావాలని, కేసిఆర్ నాయకత్వలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామానికి చెందిన దళితులకు దళిత బంధు పథకం కింద వివిధ వాహనాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో ఇప్పటి వరకు 28మందిని వివిధ వృత్తి పనులకు వాహనాల కొరకు దళిత బంధు లబ్దిదారులను ఎంపిక చేసి వారికి అందజేసినట్లు తెలిపారు. దళిత సోదరులంతా ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా బలపేతం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఖరీమ్‌పాష, జెడ్పిటిసి చిట్లం వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, నాయకులు దోటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఐతగోని యాదయ్య, సర్పంచ్ గన్నెబోయిన గంగమ్మచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మనబోలును మండలంగా ప్రకటించాలి

**నల్లగొండ టౌన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**



అమ్మనబోలును మండల కేంద్రంగా 14 గ్రామపంచాయితీలతో కలిపి తక్షణమే ప్రకటించకపోతే సిఎం కేసిఆర్ ప్రగతి భవన్‌ను ముట్టడించడానికి వెనుకాడబోమని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చెరుకు సుధాకర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్, బిసిపి రాష్ట్ర కార్యదర్శి కె. పర్వతాలు పేర్కొన్నారు. సోమవారం అమ్మనబోలును మండలంగా చేయాలని 14 గ్రామపంచాయితీల ప్రజలు కలెక్టరేట్ ముట్టడిని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిది నాగారం కాబట్టి నాగారం మండలాన్ని, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజినామ చేస్తే ఉప ఎన్నికలు వస్తాయని గట్టుప్పల మండలాన్ని ప్రకటించారని అన్నారు. అమ్మనబోలు మండలంగా ప్రకటించాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈనెల 5వ తేదిన నార్కట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో అమ్మనబోలు గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, ఎంపిటిసిలు కొంపెల్లి సైదులు, కల్మకొలను లక్ష్మమ్మ మోహన్‌రెడ్డి, గంట లక్ష్మమ్మ, కొత్త శంకర్‌రెడ్డి, కునుకు అంజయ్య, చెర్రబోయిన సావిత్రి కుమారస్వామి దోమలపల్లి సతీష్ ఏనుగు పద్మ వెంకట్‌రెడ్డి, సర్పంచులు బండారు మల్లయ్య, బండా రేణుకఅశోక్‌రెడ్డి, ఈద మాదవి నర్సింహ్మా, ఈదులూరు సరిత రవీందర్‌రెడ్డి, బొక్క యాదగిరిరెడ్డి, ఎడమ శేఖర్‌రెడ్డి, కల్మకొలను రమేష్‌రెడ్డి, మెట్టు మహేందర్‌రెడ్డి, చెరుకు సోమయ్య, సోమనబోయిన అండాలు నర్సింహ్మా, బొక్క కృష్ణవేణి, పురుషోత్తంరెడ్డిలు, ఉప సర్పంచ్ ఎడమ జానారెడ్డి, ఆయా పార్టీల నాయకులు పృధ్వీరాజ్ విజయ్, ప్రదీప్, యాదగిరి, లింగయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో ఓటర్లు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయాలి

**భువనగిరి, ఆగస్టు 01 ప్రభాతవార్త :**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో నమోదు అయ్యి ఉన్న ఓటర్లు తమయొక్క ఓటర్‌కార్డును ఆదార్ నెంబర్‌కు అనుసందానం చేయాలని ఈ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఓటర్లుగా నమోదు అయి ఉన్నవారు వారి ఆదార్ నెంబర్‌ను స్వచ్ఛందంగా ఓటర్ కార్డుకు అనుసందానం చేసుకోవాలని కోరారు. ఫామ్ నెంబర్ 6 ద్వారా తమ యొక్క ఆదార్ నెంబర్, ఇతర 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి బూత్ లెవల్ అధికారికి కానీ, ఓటర్ హెల్ప్‌లైన్ ద్వారా కానీ మీసేవ సెంటర్‌లో కానీ అనుసందానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడీషనల్ కలెక్టర్లు డి.శ్రీనివాస్‌రెడ్డి, దీపక్‌తివారి, ఈఆర్‌ఓ ఎం.ఉపెందర్‌రెడ్డి, ఈఆర్‌ఓ భూపాల్‌రెడ్డి, వివిద పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




